అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
ఆదివారం 14 మే 2023

జిల్లా టాపర్‌కు సన్మానం

నవతెలంగాణ - దహెగాం

తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎంఈసీలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన మండల కేంద్రానికి చెందిన తామెర శిరీషను బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు శనివారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థిని జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాపర్తి ధనుంజయ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మల్లేష్, నాయకులు సురేష్, సంజీవ్, రాపర్తి ప్రదీప్, రాజు పాల్గొన్నారు.



ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 25 రోజుల నుండి విఓఏలు చేస్తున్న సమ్మెకు ఐఎఫ్‌టియు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలు పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తోందన్నారు. వెట్టి చాకిరి చేయిస్తూ వేతనాలు రూ.3900 మాత్రమే ఇస్తున్నారన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం చట్టం ప్రకారం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలను సిసిలుగా ప్రమోట్ చేయాలని, 10లక్షల ఆరోగ్య బీమా, సాధారణ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మాలవత్ విజేందర్ పాల్గొన్నారు.

లారీ క్లీనర్ హత్య



మందమర్రి : మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన లారీ క్లీనర్ హత్య పట్టణంలో కలకలం రేపింది. కాసిపేట మండలం మామిడిగూడానికి చెందిన కూలీ లౌడియ సాగర్(21)ను దుండగులు మద్యం తాగించి కొట్టి హత్య చేసినట్టు భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సాగర్ లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి పని ముగించుకొని రాత్రి 8 గంటలకు ఇంటికొచ్చాడు. ఫోన్ రావడంతో లారీ ఓనర్ డబ్బులు ఇస్తానని రమ్మన్నాడని ఇంట్లో చెప్పి బైక్ మీద వెళ్లాడు. ఎంతకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. శనివారం ఉదయం కుటుంబ సభ్యులకు సాగర్ చనిపోయాడని, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహం ఉందని ఫోన్ వచ్చింది. మృతుడి తండ్రి లావుడియా తారాచంద్ శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కొడుకుకు డబ్బులు ఇస్తానని పిలిపించిన లారీ ఓనర్ గిరిబాబు, వాటర్ ప్లాంట్ ఓనర్ చిట్టి, బొడ్డు బాలాజీ, నూనె వెంకటేష్, భోగి వెంకటేష్, అల్లంకుంట గణేష్ కొట్టి చంపినట్లుగా అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ఐ చంద్రకుమార్ కేసు నమోదు చేయగా సీఐ మహేందర్‌రెడ్డి విచారణ చేపడుతున్నారు.

ఇండ్లు కాలిపోయిన బాధితులకు ఆర్థిక సాయం



కౌటాల : మండలంలోని ముత్తంపేట గ్రామంలో ఇటీవల బెండారె వాగు, బెండారె నాందేవ్ అన్నదమ్ముల ఇండ్లు షాట్‌సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయాయి. శనివారం సత్యసాయి సేవా కమితి సభ్యులు సీఐ సాదిక్‌పాషా ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థిక సాయంగా 50కిలోల బియ్యం, వంట పాత్రలు, బట్టలు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మొగడ్‌దగడ్ ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్, సత్యసాయి సమితి సభ్యులు బబన్, శ్రీనివాస్, శేఖర్, హరికృష్ణ, నానాజీ, రాందాస్, గిరిదాస్, బాబురావు పాల్గొన్నారు.

పగిలిన పైపులైన్

రెబ్బెన : మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన గోలేటి టౌన్‌షిప్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న రెడ్డి హోటల్ ముందు సింగరేణి కార్మికుల క్వార్టర్లకు నీరు అందించే ప్రధాన పైపులైన్ పగిలింది. రోజులు గడుస్తున్నా అధికారులు మాత్రం శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టడం లేదు. పైపులైన్ పగలడంతో నీరు లీకవుతూ వృథాగా పక్కనే ఉన్న మురికి కాలువలో కలుస్తోంది. నీటి లీకేజీతో పాటు పైపులైన్ పగలడంతో అక్కడున్న నీరు అకాల వర్షాలు కురిసినప్పుడు వస్తున్న నీరు కూడా పైపులైన్‌లోకి వెళ్లి కలుషిత నీరు సరఫరా అవుతోంది. కలుషిత నీటి వల్ల డయేరియా వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని పలువురు కార్మిక కుటుంబాలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ బాగుచేసి మంచినీటిని అందించాలని కార్మికుల కుటుంబీకులు కోరుతున్నారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ : 8మందికి గాయాలు

బెజ్జూర్ : కుకుడా-పోతపల్లి గ్రామాల మధ్య ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటనలో 8 మందికి గాయాలయ్యాయి. మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన ఆత్రం భుజంగరావు, పోర్తేటి మహేష్, సడమేక సాయి సోదరుని వివాహ పత్రికలు ఇస్తూ సోమిని గ్రామం నుండి ముంజంపల్లికి వెళ్తున్నారు. మహారాష్ట్రలోని అహరికి చెందిన మునసఫ్, యూజెఫ్, సబియా బేగం, తంజిల్ హుస్సేన్, సబ్బు కుకుడా గ్రామానికి ఆటోలో వస్తున్నారు. ఈ క్రమంలో సమీపంలో ప్రయాణిస్తున్న ఆటో టైరు పంచర్ కావడంతో అదుపుతప్పి ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో 8 మందికి గాయాలయ్యాయి. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రులను 108 వాహనం, ఆటోలో చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ పట్టణానికి తరలించారు.

15 నుండి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభించాలి

ఆసిఫాబాద్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ 15 నుండి ప్రారంభించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. తన కార్యాలయం నుండి కళాశాల ప్రిన్సిపాళ్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు పరీక్ష ఫీజులు, రెమీడియల్ తరగతులు, అడ్మిషన్లు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి అఫిలియేషన్ పూర్తయిన కళాశాలలు నిర్ధారిత పరిమితి మేరకు అడ్మిషన్లు నిర్వహించాలన్నారు. పదవతరగతి పరీక్షా ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో అంతర్జాలం ద్వారా తీసుకున్న మెమోల ఆధారంగా ప్రిన్సిపాళ్లు అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని, అధ్యాపకులు అన్ని గ్రూపులకు సరిపడా సంఖ్యలో అడ్మిషన్లకు కృషి చేయలని కోరారు.

22న గడపగడపకు బీఎస్‌పీ పాదయాత్ర

బెజ్జూర్: ఈ నెల 22 నుండి గడపగడపకు బీఎస్పీ, ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి హర్షద్ హుస్సేన్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. రాబోయేది బహుజన కాలమేనని, బహుజన సమాజ్ పార్టీ అధికారం చేపడుతుందని జోస్యం చెప్పారు. ప్రగతి భవన్‌లో ఆర్ఎస్‌పీ వెళ్తారని తెలిపారు. దీన్ని నియోజకవర్గ ప్రజలు ఆదరించి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి వ్యక్తి బీఎస్పీ జెండాను పట్టి పాదయాత్రను విజయవంతం చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు రాంప్రసాద్, కార్తీక్, పోశం, సల్మాన్, శేఖర్ పాల్గొన్నారు.

సీఎం కప్ కోసం క్రీడాకారుల నుండి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ పోటీలలో భాగంగా ఈ నెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్న క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈ నెల 24న హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, బాక్సింగ్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, హాకీ (16 మంది పురుషుల బృందం), ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్ (పురుషులు), టేబుల్ టెన్నిస్ క్రీడలకు ట్రైల్స్ (ట్రయల్స్) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలలో ఆసక్తి గల క్రీడాకారులు గూగుల్‌లో ఉన్న ప్రత్యేక లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా క్రీడా, యువజన శాఖ కార్యాలయ ఫోన్ 8008090626లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సమ్మె విరమణకే మొగ్గు..?

- ఉన్నతాధికారులతో చర్చలు జరిపిన నాయకులు
- ఆదిలాబాద్‌లో నిరసన విరమణ దిశగా కార్యదర్శుల నిర్ణయం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని పక్షం రోజులుగా ఉద్యమిస్తున్న జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విరమించేందుకు నిర్ణయించారు. ప్రభుత్వం సమ్మె విరమణకు శనివారంతో గడువు విధించడంతో పంచాయతీ కార్యదర్శులు వెనక్కి తగ్గారు. నిరసన విరమించేందుకే మొగ్గుచూపినట్లు తెలిసింది. శనివారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్‌తో చర్చలు జరిపిన పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిసింది. విధుల్లో చేరకుంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని ప్రభుత్వం సర్క్యూలర్ జారీ చేయడం.. శనివారం మధ్యాహ్నం వరకు సమయం ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శులు తర్జనభర్జన పడ్డారు. ఓ దశలో సమ్మె కొనసాగించాలని నిర్ణయించినప్పటికీ.. ప్రభుత్వం తొలగిస్తామని స్పష్టం చేయడం.. ఇతర జిల్లాల పంచాయతీ కార్యదర్శులు కూడా సమ్మె విరమించి విధుల్లో చేరడంతో జిల్లా పంచాయతీ కార్యదర్శులు కూడా విమరణ దిశగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మరోపక్క ఇది వరకే కొందరు పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరడంతో పాటు ప్రభుత్వం కఠిన వైఖరితో ఉద్యోగంలోంచి పూర్తిగా తొలగిస్తే కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతాయని భావించారు. శనివారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్‌తో చర్చలు జరిపిన పంచాయతీ కార్యదర్శులు చివరకు నిరసన విరమించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గత పక్షం రోజులుగా కలెక్టరేట్ ఎదుట సమ్మె చేపడుతున్నారు. ప్రభుత్వం విధించిన ప్రొబేషనరీ పీరియడ్ ఏప్రిల్ 11వ తేదీ నాటికే ముగియడంతో మరుసటి రోజు నుంచి వీరి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం నుంచి అలాంటి ఉత్తర్వులు వెలువడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టాలని నిర్ణయం తీసుకున్నారు. విధులు బహిష్కరించి నిరసన తెలుపడంతో గ్రామాల్లో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. అధికారులు తాత్కాలికంగా మండల కార్యాలయాల ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించి పర్యవేక్షణ చేపట్టినా అంతగా సత్ఫలితాలివ్వలేదు. దీంతో ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరాలని లేనిపక్షంలో ఉద్యోగాల నుంచి టర్మినేట్ చేస్తామని రెండు రోజుల క్రితం సర్క్యూలర్ జారీ చేసింది. శనివారం మధ్యాహ్నం ప్రభుత్వం గడువు విధించింది. కానీ సాయంత్రం వరకు కూడా పంచాయతీ కార్యదర్శులు సమ్మె కొనసాగింపునకే మొగ్గు చూపారు. కానీ సాయంత్రం సమయంలో ఇతర కొన్ని జిల్లాల్లో సమ్మె విరమించారనే సమాచారం రావడంతో ఆదిలాబాద్ జిల్లాలో కూడా పంచాయతీ కార్యదర్శులు ఆ దిశగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

విధుల్లో చేరుతున్నారు : శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి



సమ్మెలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరుతామని తెలిపారు. సాయంత్రం అదనపు కలెక్టర్‌తో పంచాయతీ కార్యదర్శులు చర్చలు జరిపారు. విధుల్లో చేరినట్లు ఇప్పటికే చాలా మంది నుంచి హామీపత్రాలు తీసుకున్నాం. మిగితా వారికి కూడా వాట్సాప్ ద్వారా సమాచారం తీసుకుంటున్నాం.

పీహెచ్‌సీలను సందర్శించిన డీఎంహెచ్ఓ



నవతెలంగాణ- జైపూర్

మండలంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి సుబ్బరాయుడు సందర్శించారు. శనివారం కుందారం, జైపూర్ పీహెచ్‌సీలను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. రికార్డులు, చికిత్సలను పరిశీలించారు. కేసీఆర్ కిట్ అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టేకుమట్ల ఉప కేంద్రాన్ని పర్యవేక్షించారు. జాతీయ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఆరోగ్య అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బీసీ జనగణన కోసం ప్రజలు ఉద్యమించాలి

- బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు



నవతెలంగాణ-హాజీపూర్

దేశ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనాభా లెక్కలు సేకరించాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బీసీ జనగణన అంశంపై బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. దేశ జనాభాలో మెజారిటీ వర్గంగా ఉన్న బీసీల జనాభా లెక్కలు తేలితేనే రిజర్వేషన్లు, ఇతర సంక్షేమ ఫలాలు సరిగ్గా దక్కుతాయని పేర్కొన్నారు. బ్రిటిష్ జమానాలో 1931లో చివరిసారి బీసీల లెక్కలు తీయగా స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటు సాక్షిగా బీసీ జన గణన చేపడతామని హామీనిచ్చి అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వం బీసీ జనగణన చేపడితే అగ్రవర్ణ దురహంకారులు కోర్టుకెక్కి నిలుపుదల చేయించారని తెలిపారు. బీసీ జనగణన కేంద్రమే చేపట్టాలని సుప్రీం కోర్టు సైతం తేల్చి చెప్పిందని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనగణన చేపట్టేలా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలు ఉద్యమిస్తున్నారని, మంచిర్యాల జిల్లాలోనూ బీసీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి బీసీ జనగణను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చేసి బీసీల సంక్షేమానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు గుమ్ముల శ్రీనివాస్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, భారత్ బచావో కమిటీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి మనోహర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ది చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, సీనియర్ బీసీ నాయకులు తులా మధుసూదన్, మేదరి సంఘం రాష్ట్ర నాయకులు సూరినేని కిషన్, రజక సంఘం జిల్లా నాయకులు పాయిలాల రాములు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు సతీష్ యాదవ్, రాజన్న యాదవ్, పద్మశాలి సంఘం నాయకులు గజ్జెలి వెంకన్న, సమ్ము రాజన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కర్నాటకలో కాంగ్రెస్ విజయంపై సంబరాలు

నవతెలంగాణ-జన్నారం

కర్నాటకలో కాంగ్రెస్ విజయం సాధించడంతో శనివారం సాయంత్రం మండలంలో ఆ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి పసిఉల్లా మాట్లాడుతూ బిజెపి మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజలు ఇలాగే బుద్ధి చెప్తారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యం రాజన్న, ఇమ్రాన్, దుమాల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, అజారుద్దీన్, దాముక కరుణాకర్, ముజ్జు, హేమంతచారి పాల్గొన్నారు.



వాకర్స్ అసోసియేషన్ గోలేటి కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - రెబ్బెన

గోలేటి భీమన్న మైదానంలో వాకర్స్ అసోసియేషన్ గోలేటి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మల్రాజ్ శ్రీనివాస్‌రావు, అధ్యక్షుడిగా సత్యం రాజాబాబు, ఉపాధ్యక్షులుగా కేసరి ఆంజనేయులుగౌడ్, మద్దెల సురేందర్‌రాజు, గద్దల శ్రీనివాస్ పటేల్, గుల్బం చక్రపాణి, పోటు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బోగె ఉపేందర్, సెక్రటరీలుగా కె దేవయ్య, మాంకు సమ్మయ్య, సుగ్రీవులు, మారం శ్రీనివాస్, జాడి మనోహర్, కోశాధికారిగా జగన్నాద ఓదెలు ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్‌లుగా బి చిన్నయ్య, నారాయణ, దాగం సోమయ్య, జాడి కిశోర్, శ్రీనివాస్, అల్లరి రాజేష్, సాగర్‌గౌడ్ ఎన్నికయ్యారు.

నకిలీ విత్తన సరఫరాదారులపై చర్యలు తీసుకోవాలి



ఆసిఫాబాద్ : ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని రైతులను రక్షించాలని బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభానికి ముందే జిల్లాలో నకిలీ విత్తనాలు పట్టుబడుతున్నాయని, జిల్లాలోని అమాయక రైతులు వీటితో ప్రతి సంవత్సరం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, బీజీ(గ్లైసిల్) సంబంధించిన విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. నకిలీ విత్తనాలు వాడడంతో భూసారం తగ్గి రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు పకడ్బందీగా చేపట్టి నకిలీ విత్తనాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, బొట్టుపల్లి ప్రశాంత్, మెంగ్రే ఆకాష్, సిరికొండ సాయికృష్ణ, గడ్డల కరణ్, ఆవిడపు తరుణ్ పాల్గొన్నారు.

ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉండాలి : ఎస్పీ సురేష్‌కుమార్



చింతలమానేపల్లిలో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

నవతెలంగాణ - దహెగాం

పోలీసులు విధి నిర్వహణలో ప్రజలతో అన్ని వేళల అందుబాటులో ఉండాలని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. శనివారం దహెగాం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. ముందుగా పోలీస్‌స్టేషన్‌లోని వివరాలను, రికార్డులను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో రోజువారీగా నమోదవుతున్న కేసుల వివరాలతో పాటు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్‌స్టేషన్ ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, అనుమానంగా ఎవరైన కనిపిస్తే వివరాలు తెలుసుకోవాలన్నారు. మావోయిస్టు సానుభూతిపరుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, మావోయిస్టులకు సహకరించి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో వీపీఓ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే పోలీస్ సిబ్బందికి ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్ఐ సనత్‌కుమార్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఎస్పీ సురేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది విధుల గురించి ఎస్ఐ విజయ్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్సైకి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే విచారించాలని తెలిపారు. పాత నేరస్తులపై నిఘా పెట్టాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఎస్పీ వెంట కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, రూరల్ సిఐ నాగరాజు, కౌటల సిఐ సాదిక్ పాషా ఉన్నారు.

పాదయాత్ర సభకు ఘన స్వాగతం



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

బీఆర్ఎస్ యువనాయకుడు, నడిపల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు నియోజకవర్గంలో చేపట్టిన 100 రోజుల పాద యాత్ర సభకు శనివారం అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజిత్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి 100 రోజుల నుంచి ప్రతి మండలంలో తిరుగుతూ ప్రజలకు అండగా నిలిచామన్నారు. నాయకుడు ప్రజల్లోకి వెళితేనే వారి బాధలు తెలుస్తాయని గ్రహించి ప్రతి గ్రామంలోని ఇంటింటిని సందర్శించడంలో 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా దండేపల్లిలో సభను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటింటికి చేరడంలో సీఎం కేసీఆర్ దూరదృష్టి ఎంతో ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వందనం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ కార్ల కాన్వాయ్‌తో దండేపల్లి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేష్, నాయకులు జయంత్, గురువయ్య, మెట్టు రాజు, అంకతి గంగాధర్, రవి పాల్గొన్నారు.

మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు



నవతెలంగాణ-జైపూర్

వరి రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే వరి ధాన్యం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. మండలంలోని టేకుమట్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ దాసరి వేణుతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం తాగు నీరు, సేద తీరేందుకు నీడ, గన్నీ, సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు టోకెన్లు జారీ చేయాలని, పంపిణీ చేసిన టోకెన్ ప్రకారం సమయానుగుణంగా రైతులు ధాన్యం అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు సహాయకులకు ముందస్తు అవకాశం కల్పించాలని, నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ శాతం 17 కంటే ఎక్కువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలో జయలక్ష్మి వరలక్ష్మి రైస్ మిల్లులను సందర్శించారు. మిల్లర్లకు కేటాయించిన వరి ధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వారి వెంట తహసీల్దార్ మోహన్‌రెడి ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కౌటాల : మండలంలోని గుడ్లబోరి గ్రామానికి చెందిన ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ వారి ఇంటికెళ్లి అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కృషితో రూ.1.30లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, రమేష్ ఉన్నారు.

కార్యదర్శి మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

నవతెలంగాణ-ముథోల్

పంచాయతీ కార్యదర్శి బైరీ సోనీ మరణం దురదృష్టకరమని, ఆ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారి న్యాయమైన సమస్యలను మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కరించాలని కోరారు. నోటిఫికేషన్ లేక యువత నేడు అరకొర వేతనాలతో బరోసా లేని ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కార్యదర్శులు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తే ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల పంచాయతి కార్యదర్శులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

శ్రీనివాస్‌ను సన్మానించిన వాకింగ్ టీం

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందిన శ్రీనివాస్‌ను శనివారం వాకింగ్ టీం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణ వాకింగ్ గ్రూప్ తరపున సన్మానించినట్లు తలమడుగు జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వాకింగ్ అధ్యక్షులు మేకల మల్లన్న, సాయిని శేఖర్, బీటీసీ గోవర్ధన్‌రెడ్డి, కొప్పుల రమేష్, ఎల్టి లక్ష్మారెడ్డి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

రేషన్ దుకాణానికి తాళం వేసిన గ్రామస్తులు



నవతెలంగాణ-సిరికొండ

ఇటీవల నూతనంగా ఎంపికైన రేషన్ డీలర్ మాకొద్దని పేర్కొంటూ, రేషన్ షాప్‌కు తాళం వేసి, షాప్ ముందర నిల్చొని తిమ్మాపూర్ గ్రామస్తులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. ఇటీవల రేషన్ డీలర్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఉన్నతాధికారులకు పిర్యాదు చేశామని అన్నారు. స్థానికులకు కాకుండా వేరే వాళ్లకి రేషన్ డీలర్ పోస్టును లంబాడా వర్గానికి చెందిన వారికి ఇవ్వడంతో, అర్హులైన ఆదివాసీ గిరిజనులకు అన్యాయం చేశారని అన్నారు. సరైన విచారణ చేపట్టక ఇష్టారీతిన డీలర్ పోస్టును కేటాయించారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో సరైన విచారణ చేపట్టి అర్హులైన ఆదివాసీ గిరిజనులకు డీలర్ పోస్టును కేటాయించాలని లేని పక్షంలో, మరోసారి తుడుం మోగించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్, ఆదివాసీ సంఘాల నాయకులు లక్ష్మణ్, నవీన్, సీతారాం, హిరాలాల్, రాము, యాదవ్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వం జొన్న పంటను కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో రైతులు పండించిన జొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలో రబీలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తామని టీఆర్ఎస్ నాయకులు ప్రగల్బాలు పలకడమే తప్ప పరిష్కారం చూపడం లేదని మండిపడ్డారు. ఏడాది రబీ సీజన్‌లో జిల్లాలో 35 వేల ఎకరాల్లో రైతులు జొన్న పంటను పండించారని అన్నారు. ప్రభుత్వం ఐదు క్వింటాళ్ల కొంటే మిగతా పంటను ఎవరు కొనాలని ప్రశ్నించారు. జిల్లాలో జొన్న పంట దిగుబడికి అనుగుణంగా కొనుగోలు చేపట్టాలని అన్నారు. 5 క్వింటాళ్ల నిబంధనను తొలగించి, రైతుల నుండి ప్రతి గింజ కొనాలని, అలాగే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వేరు శనగ, నువ్వు పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు అశోక్‌రెడ్డి, క్రాంతి కుమార్, సతీష్‌రెడ్డి, తోకల నరేష్, ముఖీమ్, నవీన్ వర్మ అశ్విన్, అశాంత్ ఉన్నారు.

పారిశుధ్యంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పూర్తిగా విఫలం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పారిశుధ్య నిర్వహణలో పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రవీంద్రనగర్‌కు ఎమ్మెల్యే ఇంటికి 400 మీటర్ల దూరంలో ఉన్న ఒక గల్లీలో మురుగునీరు కాలువలు దాటి రోడ్డుపై ప్రవహిస్తుందని అన్నారు. వేసవికాలంలో ఈ పరిస్థితి ఉంటే రాబోయే వర్షాకాలంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రాబోయేది వర్షాకాలం మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తే రోగాలు ప్రబలి ప్రజలు మరింత ఇబ్బంది పడతారని అన్నారు. వెంటనే అధికారులు రాబోయే వర్షాకాలానికి సంబంధించి వ్యవస్థను మురుగునీటి పారుదలను పారిశుధ్య పనులను చేపట్టాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఈ విషయంపై స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

33కేవీ ఫీడర్ నిర్మాణ పని కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంగారిగూడ, పిప్పల్‌ధరి, అంకోలి, సాత్నాల సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8:00 గంటల నుంచి10:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. పై సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులందరు సహకరించగలరు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్సై హరిబాబు సూచించారు. శనివారం పట్టణంలోని కొలం ఆశ్రమ పాఠశాలలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. మోసపూరిత ఫోన్ కాల్స్, ప్రకటనలను నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, పీఈటీలు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్సే..!

- జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వినాయక చౌక్‌లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంపై విసిగిపోయి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గ చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్, ఆడే గజేందర్, మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, అసెంబ్లీ ప్రెసిడెంట్ హర్షాద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్, ఉప సర్పంచ్ మల్లయ్య, కన్య ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్ రావు, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మేకల ప్రశాంత్, జగదీష్ రెడ్డి, ఫైయిమ్, దండు మధుకర్, వెంకట్ ఉన్నారు.

ఉట్నూర్:తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో గెలుపొందుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత, నియోజకవర్గ నాయకులు పెందూర్ ప్రభాకర్ అధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, ఇతర కూడలిలలో సంబరాలు నిర్వహించుకున్నారు. టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎలాగైతే ఓటు వేసి గెలిపించారో తెలంగాణలో కుటుంబ పాలన సాగిస్తున్న కేసీఆర్‌ను సైతం ఓడించేందుకు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగాపూర్ సర్పంచ్ జాదవ్ సునిల్, నాయకులు ఉన్నారు.

సిరికొండ:కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గాంధీ చౌక్‌లో టపాకాయలు కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ప్రజలు అవినీతి బీజేపీ పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఇచ్చి అక్కడి ప్రజలు ఎన్నుకున్నారని, తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, మైనారిటీ చైర్మెన్ రంజాన్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్, నాయకులు లక్ష్మణ్, ఇమామ్, రోహిదాస్, సాజిద్, నవీన్ పాల్గొన్నారు.

నార్నూర్:కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఆసిఫాబాద్ నియోజక పార్టీ ఇన్‌ఛార్జి గణేష్ రాథోడ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి పార్టీ మండల అధ్యక్షుడు యూసుఫ్ ఖాన్, షేక్ సత్తార్, కైలాష్, షేక్ నసీర్, కలీం, ముక్రం పాల్గొన్నారు.



వీఓఏల సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం



నవతెలంగాణ-నిర్మల్

25 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట వీఓఏలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్ని ఇబ్బందులు కలిగినా 25 రోజుల నుంచి సమ్మె కొనసాగిస్తున్న వీఓఏలను అభినందించారు. రాజ్యాంగబద్ధంగా సమ్మె చేస్తున్న వీఓఏలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. పద్ధతి మార్చుకోకుంటే మరిన్ని పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి సాయన్న, స్రవంతి, నవీన్, పోతన్న, గోవింద్, రాందేవ్, గంగాధర్, సునీత, పోశెట్టి, ప్రవీణ్, లావణ్య, ప్రభాకర్, రజిత, గోవింద్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : రాజేశ్వర్ కొత్తవార్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆదిలాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ కొత్తవార్ అన్నారు. పట్టణంలో తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలీసెట్ ఉచిత శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. గత నెల 22 నుండి ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరంలో 130 మంది విద్యార్థులు శిక్షణకు హాజరయ్యారు. ఉచితంగా తరగతులు బోధిస్తున్న అధ్యాపకులను ఈ సందర్భంగా సన్మానించారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులను బోధించిన శ్రీనివాస్, చంద్రశేఖర్, డి.శ్రీనివాస్, మహేష్, అజయ్, సునీల్, వెంకన్నలను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో టాటా సంఘం అధ్యక్షుడు డి.వెంకన్న, శిక్షణ శిబిరం నిర్వాహకులు



పొల్డె ప్రసాద్, విలాస్‌తో పాటుగా ఆర్యవైశ్య సంఘ నాయకులు వామన్, కృష్ణ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి

- పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మి



నవతెలంగాణ-నిర్మల్

పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందజేయాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి పీఓడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ బృందం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్ల లక్ష్మి మాట్లాడారు. పాలకులు 15 రోజులకు ఒకసారి డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుండటంతో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. దీనికి తోడు గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 కావడంతో సామాన్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని తెలిపారు. పేదలకు ఇవ్వాల్సిన సబ్సిడీలను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నాణ్యమైన బియ్యం ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులను వెంటనే మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు గంగామణి, లత, లలిత, శోభ, లక్ష్మి, తస్రీన్, కె.రాజన్న పాల్గొన్నారు.

ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన గాడిచర్ల సంధ్యారాణి రవీందర్ దంపతుల కూతురు రోషిణి ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించడం పట్ల విశ్వబ్రాహ్మణ సంఘం ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రోషిణిను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘ సీనియర్ సభ్యులు కట్ట చంద్రమౌళి మాట్లాడుతూ నిరుపేద వడ్రంగి కుటుంబానికి చెందిన రోషిణి ఇష్టపడి చదవడం వల్లే పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిందని తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల స్వామి, కోశాధికారి కొత్తపల్లి దశరథ్, పట్టణ అధ్యక్షులు పోలోజు హనుమండ్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి అంగాజీ వెంకటస్వామి, కోశాధికారి ఉదారి శ్రీనివాస్ సంఘ సభ్యులు పడకంటి కిష్టయ్య, గొల్లపల్లి నర్సింలు, కనపర్తి రవి, ముమ్మడి అశోక్,



ఎల్చల్‌వార్ పురుషోత్తం, కుంభోజి కృష్ణ, రేణిగుంట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 5 నెలల ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.రమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణకు నెల 14 వరకు టీఎస్‌స్టడీసర్కిల్.కో.ఇన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 21న ఆదిలాబాద్‌లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. వివరాలకు ఫోన్‌నెం. 9494149416 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

డీపీఆర్వో విష్ణువర్ధన్, డాక్టర్ శ్రీనివాస్‌లకు సన్మానం



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన ఎల్చల విష్ణువర్ధన్ ఇటీవల డీపీఆర్వోగా ఉద్యోగోన్నతి పొందారు. అదేవిధంగా గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్ ఉస్మానియా గణిత విభాగంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా శనివారం రుయ్యాడి గ్రామస్తులు, యువకులు వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన యువకులు ఉద్యోగ రంగాల్లో తోపాటు డాక్టరేట్లు పొందడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోక ప్రకాష్‌రెడ్డి, గోక శ్రీనివాస్‌రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, పుంద్రు లింగారెడ్డి, సామ ఇంద్రాసేనా రెడ్డి, గోక అమరేందర్‌రెడ్డి, గోక కమలేష్‌రెడ్డి, దొనకొండ ఈశ్వర్, అరుగుల సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-తాంసి



ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మండలంలోని కప్పర్ల, మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు కేమ కరణ్, దుర్వ శ్రీజ, ఇప్ప రుషిత్‌లను అభినందిస్తూ, వారిని వారి తల్లితండ్రులను, ఉపాధ్యాయుడు అమరేందర్‌ను మండల కేంద్రంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావడం సంతోషంగా ఉందని అన్నారు. పైచదువుల్లో కూడా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, ఎంపీటీసీ వన్నెల నరేష్, కాంగ్రెస్ మండల కన్వీనర్ కౌడాల సంతోష్, నాయకులు బుజ్జన్న, లక్ష్మీపతి, వామన్‌రెడ్డి, నవీన్ యాదవ్, కిరణ్‌రెడ్డి, చిన రాంరెడ్డి, రామన్న యాదవ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నిర్మల్

దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సంఘ భవనంలో ఆయన మాట్లాడారు. అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు జారీ చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు అందజేయాలని కోరారు. ప్రతి నెలా 5వ తేదీ లోపు పెన్షన్‌లు ఖాతాల్లో పడే విధంగా చూడాలని అన్నారు. ఇందులో నిషిత, శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ పట్టణ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాకేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో నూతన పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నిర్మల్ పట్టణ కోఆర్డినేటర్‌గా దేవరశెట్టి రవీందర్, జనరల్ సెక్రటరీగా పట్నం సాయికుమార్, కోఆర్డినేటర్‌గా తబ్రేజ్, పట్టణ సెక్రటరీగా అల్తాఫ్ రానా, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ యాకీన్‌లు ఎన్నికయ్యారు. వీరికి జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ నియామకపత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సయ్యద్ హైదర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జన విజ్ఞాన వేదిక ఆదిలాబాద్ ఆధ్వర్యంలో 15వ తేదీ నుండి 21 తేదీ వరకు 6వ తరగతి నుండి 9వ తరగతి చదివే అన్ని యాజమాన్య విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు బెదోడ్కర్ సంతోష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 నిమిషాల వరకు స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ శిబిరం ఉంటుందని తెలిపారు. జిల్లా విద్యార్థులు ఉచిత వేసవి సైన్స్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లాకేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఫుట్‌పాత్ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో రూ.2కోట్లతో ట్యాంక్‌బండ్, అంబేద్కర్ విగ్రహం నుంచి డాక్టర్ లైన్స్, గాజులపేట్ వరకు ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణం జరుగుతోందని అన్నారు. దీంతో పాదచారులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని మూడు రోజుల పాటుగా విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలను శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ బానోత్ గజనంద్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఇలాగే ప్రతి ఒక్కరి సహాయ సాకారాలు ఉంటే గ్రామపంచాయతీనీ ఇంకా అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. ఆలయ కమిటి సభ్యులకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ప్యాక్స్ ఇన్‌చార్జీ చైర్మెన్ సురేష్ అడే, ఉప సర్పంచ్ చవాన్ మహేందర్, పీఆర్ ఏఈ దర్మేందర్, రాథోడ్ సికెందర్, పాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతా రావ్, దత్తరామ్, ఉత్తం, న్యానోబా పుష్కర్, జాదవ్ బాలాజీ, చవాన్ భిక్కు, ఫకిరా నాయక్, ప్రేమ సింగ్, చౌహాన్ యశ్వంత్ రావ్, పవార్ భారత్, వసంత్ ఆడే, విశ్వనాత్ ఆడే, సూరజ్ సింగ్, రాజా ప్రతాప్, సతీష్, మహేందర్, ప్రకాష్, విజయ్,అశోక్, సుభాష్, సురేష్, దిలీప్, గజానంద్, గోవింద్, హరి, దయారాం, రాథోడ్ శివాజీ పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగుల ఆరోగ్యంపై అవగాహన

కాసిపేట : కాసిపేట గని పైన సింగరేణి యాజమాన్యం ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై గని మేనేజర్ అల్లావుద్దీన్ శనివారం ఆవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎండాకాలంలో నీరు అధికంగా తాగటంవల్ల వడదెబ్బకు గురికాకుండా ఉంటాని అన్నారు. మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని, ఎండలకు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే నిద్ర ఎక్కువ పోవాలని, అలసటగా ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. కార్మికులు డ్యూటీ ముగిసిన వెంటనే నిద్ర పోవడం వల్ల శరీరాక శ్రమ నుండి బయటపడుతామని, మద్యం, గుట్కా, సిగరెట్ వాటికి దూరణగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఫిట్ ఇంజనీర్ బాబు, డిప్యూటి మేనేజర్లు నిఖిల్ అయ్యర్, వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీసాన్, సర్వేయర్ ఖాన్, నాయకులు సోల్లంకి శ్రీనివాస్, బన్న లక్ష్మన్ దాస్, రాజేందర్, రమేష్, లింగయ్య, నర్సయ్య, ఓవర్ మెన్ మురళి, నిఖిల్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-లక్షెట్టిపేట్

పట్టణంలోని స్థానిక పాల కేంద్రం వద్ద శుక్రవారం రాత్రి ఎదురుదురుగా లారీ-బైక్ ఢీకొన్న ఘటనలో రాగం మహేష్(32) అనే వ్యక్తి మృతి చెందినట్లు శనివారం సాయంత్రం ఎస్సై లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జన్నారం మండలంలోని రొటీగూడకు చెందిన మహేష్ మంచిర్యాలలో నివాసముంటూ, ఓ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా బైక్‌పై జన్నారం వెళ్లి తిరుగు ప్రయాణంలో రాత్రి 10 గంటలకు లక్షెట్టిపేట్‌లోని పాలకేంద్రం సమీపంలో సిమెంట్ లారీ ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌ను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆదాయ పన్ను విషయంలో గందరగోళం

- ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను విషయంలో పాత, కొత్త విదానంలో గందరగోళం నెలకొందని ఏఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు. శనివారం మందమర్రి ఏరియా కేకే-5 గనిని సందర్శించిన ఆయన కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే-5 గనిలో డ్రిల్ బిట్స్ డ్రిల్ రాడ్స్ సమస్యలపై గని ఏజెంట్, మేనేజర్లతో మాట్లాడారు. ఆదాయపు పన్ను విషయంలో పాత, కొత్త విధానం అనే విషయంలో కూడా కార్మిక సోదరులకు అర్థం కాక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్ 30 తేదిని డెడ్ లైన్‌గా పెట్టారని చివరి తేదిని పొడగించి కార్మికలకు అవగాహన కల్పించిన తర్వాతే ఎంపిక విధానం చేపట్టాలన్నారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, జెట్టి మల్లయ్య, కాసం సమ్మయ్య, టేకుమట్ల తిరుపతి, దినేష్, కండె రాజకుమార్, జవ్వజి శ్రీనివాస్, అనిల్, శ్రీధర్, బుర్ర రాజయ్య, బోరిగాం రాజయ్య, అప్పల రాములు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ఈ నెల 16 నుండి దోస్త్ వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.లక్ష్మినరసింహం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీలో ప్రవేశాలకు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఇటీవలే దోస్త్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. మంగళవారం నుండి దోస్త్ వెబ్‌సైట్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ సారి కొత్తగా దోస్త్ మొబైల్ అప్లికేషన్ ద్వారా సైతం రిజిస్ట్రేషన్ చేసుకొనే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులు నేరుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వస్తే వారి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సి, బీజెడ్‌సీ గ్రూపులతో పాటు నూతన కోర్సులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ఈ విషయంలో 7013607011, 9440194179 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి



నవతెలంగాణ-నస్పూర్

విధి నిర్వహణలో ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆర్కే-7 గనుల గ్రూపు ఏజెంట్ మాలోత్ రాముడు పేర్కొన్నారు. ఇటీవల ఏజెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన శనివారం ఆర్కే-న్యూటెక్ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. నిత్యం యోగా, వ్యాయామం సాధన చేయాలని పేర్కొన్నారు. గనుల్లో గైర్హాజరును తగ్గించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. దీర్ఘకాలంగా విధులకు హాజరుకాని వారి ఇబ్బందులను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఉద్యోగుల హాజరు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ఇ.స్వామిరాజు, రక్షణాధికారి కొట్టె రమేష్, పిట్ కార్యదర్శి జంపయ్య, సంక్షేమాధికారి పాల్ సృజన్, ఇంజినీర్ కృష్ణ, సర్వే అధికారి పిచ్చేశ్వర్రావు, వెంటిలేషన్ అధికారి శంకర్, అండర్ మేనేజర్లు మిట్టపల్లి శ్రీనివాస్, సాత్విక్ పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి చేయూత



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని సుందరయ్యనగర్ కాలనికి చెందిన నిరుపేద యువతి వివాహానికి బీఆర్ఎస్ నియోజకవర్గ నాకుడు జాన్సన్ నాయక్ శనివారం రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుంటుంబానికి చెందిన ప్రమీల చిన్న కూతురు వివాహానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఆర్థిక సాయం చేశామని తెలిపారు. అలాగే మండలంలోని బాదంపెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ మానవతావాది పూర్ణచంద్రావు ఆ వివాహానికి సరిపడా కిరాణా సామాగ్రి అందించారు. అలాగే విశ్వబ్రాహ్మణ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ యువసేన నాయకులు ఫజల్ సంతోష్, ప్రశాంత్, వెంకటేష్, మహేందర్, అనిల్, పొన్కా ల్ వార్డు సభ్యులు గంగన్న, లతా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

బైరి సోని పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం

- జేపీఎస్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ
- జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పంచాయతీ సెక్రటరీల సర్వీసులను రెగ్యులరైజ్ చేయకపోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న బైరిసోని సాక్షిగా ఆమె స్ఫూర్తితో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జేపీఎస్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ స్పష్టం చేశారు. కలెక్టరేట్ ఎదుట ఏర్పాటుచేసిన సమ్మె శిబిరం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, సాయంత్రం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ వద్ద మానవహారంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారంగా రిక్రూట్మెంట్ ద్వారా నియామకం పొంది ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా మూడు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేసి ఏడాది గడుస్తున్నప్పటికీ ఇంకా ప్రభుత్వం కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించకపోగా ప్రభుత్వ బెదిరింపులు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మనస్థాపన చెందిన సోనీ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పోరాటం చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సేవలు గుర్తించి రెగ్యులరైజ్ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీల సంఘం జిల్లా నాయకులు ప్రదీప్ గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్, ప్రణీత్, సంతోష్, చంద్రశేఖర్, మనీష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 134పైగా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అఖండ మెజారిటీతో గెలుపొందడం చాలా సంతోషకరమన్నారు. కర్ణాటక ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టరన్నారు. మత రాజకీయాలు చేస్తున్నటువంటి బీజేపీకి సరైన బుద్ధి చెప్పారని దీని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపైన పడుతుందని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే అవకాశం తెలంగాణ ప్రజలు ఇవ్వబోతున్నారని ఆమె జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకుని, ఒకరినొకరు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అరిఫ్, మండల అధ్యక్షుడు రమేష్, కౌన్సలర్ రందేని వెంకటేష్, చింత సువర్ణ, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు పెంట రజిత, శ్రీధర్, నవాబ్, సందల సురేష్, రందేని చిన్న వెంకటేష్, హాజీ, రాజు, కిషన్, షఫీరాజేష్ పాల్గొన్నారు.

కెరమెరి : కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయ డంఖా మోగించడం పట్ల శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు రాథోడ్ సుదర్శన్, బాబునాయక్, గిడ్డప్ప, మారుతి, కుతుబొద్దిన్, రాజు పాల్గొన్నారు.



కెరమెరిలో..

ఇండ్ల స్థలాల పోరాటానికి డీవైఎఫ్ఐ మద్దతు

నవతెలంగాణ-జైపూర్



చెన్నూర్ మండలం బావురావుపేట్ శివారులో ఇండ్ల స్థలాల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేద కుటుంబాల వారు కొనసాగిస్తున్న భూపోరాటానికి డీవైఎఫ్ఐ మద్దతు ప్రకటించింది. గత 14 రోజులుగా పోరాటం చేస్తున్న పేద కుటుంబాలకు చెందిన వారిని కలిసిన భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటి సభ్యులు శనివారం సంఘటనా స్థలంలో కలిసి మద్దతు తెలిపారు. అక్రమార్కుల చెరలో చిక్కిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకోవడంతో పాటు ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న కుటుంబాల వారికి తక్షణమే పంపిణీ చేయాలని డీవైఎఫ్ఐ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో అక్రమార్కుల వేసిన హద్దు రాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూర్ శివారు సర్వే నెం.8లో ఇండ్ల స్థలాలు లేని కుటుంబాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాలు చేస్తున్న ఇండ్ల పోరాటానికి తమ వంతు మద్దతు ఉంటుందని, ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌తో పాటు కోటపల్లి, చెన్నూర్ మండలాలకు చెందిన డీవైఎఫ్ఐ కార్యదర్శులు రాజశేఖర్, వర్మ నాయకులు సంతోష్, రావణ్ స్వామి ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి పట్టణం 21వ వార్డు సీఎస్‌పీ కాలనికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు తాడురి సుమన్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపెల్లి కనకయ్య, మెండే భాస్కర్, సీపెల్లి రాజలింగు, తిప్పరాపు చేరాలు, సాట్ల మహిందర్, తోట వేణు, సాట్ల సంతోష్, సోషల్ మీడియా టౌన్ ఇన్‌ఛార్జి సీపెల్లి సాగర్, యూత్ నాయకులు రామ్ వేణు, అయిందల ప్రవీణ్, మదుమరపెల్లి ప్రేమ్, సాట్ల చింటు, సంజయ్, జూపాక రోహిత్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బాల్క ఫౌండేషన్ చేయూత

మండలంలోని ఆలుగామ గ్రామానికి చెందిన బెజ్జాల సమ్మయ్య తన కూతురు వివాహానికి బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 మంచిర్యాల జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ అజ్గర్ మొహినొద్దీన్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అజ్గర్ మాట్లాడుతూ మండలంలో నిరుపేద కుటుంబాలకు బాల్కా ఫౌండేషన్ వరంగా మారిందని అన్నారు. మండలంలో ఏ గ్రామంలో నిరుపేద కుటుంబానికి అయిన ఆర్థిక సహాయం చేయడంలో బాల్క ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె వెంకటయ్య, బెజ్జల ఆనంద్ పాల్గొన్నారు.

అవయవ, శరీర దానానికి ముందుకొచ్చిన కుటుంబం

నవతెలంగాణ-కాసిపేట్



మండలం, సోమగూడెం(కె) గ్రామ పంచాయితీ ట్యాంక్‌బస్తికి చెందిన సంకె శ్రావణిదేవి తన కుటుంబ సభ్యులు సంకె లక్ష్మి, సంకె సుశాంతిలు శనివారం నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు వచ్చారు. సంకె శ్రీనివాస్, సంకె లక్ష్మిల స్మారకార్థం ముందస్తు నేత్ర, అవయవ, శరీరదాన ఒప్పంద పత్రాలను సోపతి వెల్ఫేర్ సొసైటీ-జైపూర్ అధ్యక్షులు భీమ్ పుత్ర శ్రీనివాస్ జలంపెల్లి ద్వారా సదశయ పౌండేషన్‌కి అందజేశారు. మరణానంతరం కూడా పది మందికి జీవితాన్నిచ్చే, వేల మంది వైద్యులను తయారుచేసే గొప్పబాధ్యత కల్గిన ఈ కార్యక్రమానికి తన కుటుంబం కూడ భాగస్వామ్యం కావాలని ముందుకు వచ్చామని తెలిపారు. తన బావ సంకె రవి, అక్క రాజకుమారి స్ఫూర్తితో ముందుకు రావటంజరిగిందని శ్రావణి దేవి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సోమగుడెం(కె) గ్రామ సర్పంచ్ సాపాట్ శంకర్ మాట్లాడుతూ వీరి కుటుంబంలో ఇప్పటికే నాల్గురు వైద్య పరిశోధనకు శరీర దానం చేయడం నేడు మరో ముగ్గురు శరీర దానం చెయ్యడం సంతోషకరమైన విషయమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది గ్రామస్థులు, దాతలు నేత్ర, అవయవ, శరీరదానానికి ముందుకొచ్చి అందరికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకురాలు సంకె రాజ కుమారి, గ్రామ సర్పంచ్ సాపట్ శంకర్, సోపతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు భీమ్ పుత్ర శ్రీనివాస్, సదశయ పౌండేషన్ చైర్మన్ శ్రవణ్ కుమార్, వీణ, బాబ్జీ, సంకె శ్రావణి దేవి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఉద్యోగోన్నతి పొందిన అధికారులకు సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

ఆర్కే-5 గనిలో మేనేజర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ ఖాదిర్‌కు డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందటంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య మాట్లాడుతూ ఆర్కే-5 గని మేనేజర్‌గా ఖదీర్ ఉత్పత్తి ఉత్పాదకతతోపాటు, కార్మికుల సంక్షేమం, పారిశ్రామిక సంబంధాలను కూడా నెలకొల్పడంలో ఎనలేని కృషి చేశారన్నారు. వారికి డిప్యూటీ జీఎంగా ప్రమోషన్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని మనసారా కోరుకుంటూ వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ప్రసాదరెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా సహాయ కార్యదర్శి పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, నాయకులు రంగిశెట్టి శ్రీనివాస్, ఇలవేణి సారయ్య, కుక్కల కిష్టయ్య, నంబయ్య, సంజీవరెడ్డి, రెడపాక లక్ష్మణ్, విశ్వనాథరెడ్డి, రాజయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ప్రాజెక్టు అధికారికి సన్మానం

శ్రీరాంపూర్ ఉపరితల గనిలో రక్షణ అధికారిగా పనిచేసే జేవీఆర్ ఉపరితల గని ప్రాజెక్టు కాలరీ మేనేజర్‌గా వీరయ్య పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా శ్రీరాంపూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తంరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరయ్య ఓపెన్ కాస్ట్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ప్రతి అధికారికి బదిలీలు సాధారణమని, ఎక్కడ విధులు నిర్వహించిన అందరి మన్నలను పొందాలని వారు కోరారు. శ్రీరాంపూర్ ఉపరితల గనిలో బ్లాస్టింగ్ ఇన్‌ఛార్జిగా షిఫ్ట్ ఇన్‌ఛార్జిగా జనరల్ షిఫ్ట్ ఇన్‌ఛార్జిగా రక్షణాధికారిగా తమదైన ముద్రవేశారని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమములో ప్రాజెక్ట్ ఇంజినీరు చంద్రశేఖర్, రక్షణాధికారి సంపత్, అధికారుల సంఘం గని ప్రతినిధి శ్యాంసుందర్‌రావు, సర్వే అధికారి సంపత్, సంక్షేమ అధికారి శంకర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలి



నవతెలంగాణ-కోటపల్లి

ఎరుకల కులస్తులకు సమావేశం నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలని టీవైపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఉంద్రాల ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్యాల సంతోష్, మహిళా అధ్యక్షురాలు దుగ్యాల సాలక్క డిమాండ్ చేశారు. చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన టీవైపీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పక్కన చెట్ల కింద సంఘం సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నామని సరైన భవనం ఉంటే అందులోనే ఏర్పాటు చేసుకునే వాళ్ళమని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఎరుకల కులస్తుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాధుల మహేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ చిడం మహేష్‌తో కలిసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

27 రోజులకు వీఓఏల సమ్మె

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలో చేపట్టిన వీఓఏల సమ్మె శనివారం 27వ రోజుకు చేరింది. వీఓఏల సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, సీఐటీయూ జిల్లా కర్యదర్శి రాజేందర్ వీఓఏలకు మద్దతు తెలిపారు. వారితోపాటు మండల సమైక్య అధ్యక్షురాలు కడపా రూపరాణి, వీఓఏల మండల అధ్యక్షుడు నారాయణ, మధు, స్వప్న, శ్రీలత, మల్లయ్య, బాపు ఏమ్మాజి, పునజి, బార్కుటి కమల, సర్కార్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రమేష్(32) అనే యువకుడు పురుగుల మందు తాగి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రేండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రమేష్ గత మంగళవారం మద్యం సేవించి మద్యం మత్తులు పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు శనివారం సాయంత్రం మృతి చెందాడు. మృతునికి భార్య శ్రావణి, కుమార్తె యాద్విత ఉన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని వైశాలి బుద్ధవిహార్ లక్ష్మీనగర్(సిద్ధార్థనగర్)లో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఆచార్య పూజ వదంత్ దంతె ధమ్మసారది నాగ్‌పూర్ వారి చేతులమీదుగా నిర్వహించడం జరుగుతుందని బౌద్ధ మహాసభ అధ్యక్షుడు ఉప్రె జయరాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదివారం ఉదయం 11:20 నిమిషాలకు ధమ్మ ధ్వజారోహణ, మధ్యాహ్నం 12 గంటలకు ఉపన్యాసాలు, 1:30 గంటలకు అన్నదానం, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 7 గంటల నుండి రమాబాయి మహిళా మండలి భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు జైబీమ్ నగర్ నుండి వాంకిడి నూతన జశ్వంత్ బుద్ధవిహార్ మీదుగా వైశాలి బుద్ధవిహార్ లక్ష్మీనగర్ వరకు సమత సైనిక్ దళ్ వాకత్‌తో కూడిన ధమ్మ ర్యాలీ నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, బౌద్ధ బాందువులు, బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్దార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.